మాదిగ విద్యార్థి యువ గర్జన కరపత్రం ఆవిష్కరణ

మాదిగ విద్యార్థి యువ గర్జన కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు, విద్యార్థి నేతలు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 12: ఫిబ్రవరి 2వ తేదీన నిర్వహించనున్న మాదిగ విద్యార్థి యువ గర్జనను విజయవంతం చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ల అజయ్ ఆధ్వర్యంలో గర్జనను విజయవంతం చేయాలని రూపొందించిన కరపత్రాన్ని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి, విద్యా కమిషన్ సభ్యుడు డాక్టర్ చారకొండ వెంకటేశ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చరణ్ కౌశిక్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వరంగల్ రవి, డాక్టర్ నంద్రు నరసింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఠాగూర్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన మేధావుల సభకు హాజరై సంఘీభావం తెలిపిన మేధావులకు కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీర్మానించాలని కోరారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు బొమ్మర సమ్మయ్య, నల్లగట్ల సుమంత్, వలిగొండ నరసింహ, మొలగరం బాబురావు, జోగు గణేశ్, నక్క మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలిని మభ్యపెట్టి.. బంగారు గొలుసు చోరీ

దుండిగల్, జనవరి 12: ఓ వృద్ధురాలిని మాటలతో మభ్యపెట్టిన ఇద్దరు గుర్తు తెలియని దుండగులు ఆమె మెడలో ఉన్న నాలుగు తులాల బంగారు గొలుసును లాక్కొని పరారయ్యారు. ఈ సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేటకు చెందిన చింతకింది శంకరమ్మ(65) అనే వృద్ధురాలు ఈనెల 11న మధ్యాహ్నం స్థానిక ఓ ఆర్ఎంపీ డాక్టర్ వద్దకు చికిత్స నిమిత్తం వెళ్లి తిరిగి ఇంటికి వెళ్లేందుకు ఆటో కోసం వేచి ఉన్నది. ఈ క్రమంలో ద్విచక్ర వాహనంపై వచ్చిన ఓ దుండగుడు శంకరమ్మతో మాటలు కలిపి ఆటోలు రావడం లేదని తాను అటు వైపే వెళ్తున్నాను బైక్‌పై వెడ్దామని చెప్పి కూర్చొబెట్టుకున్నాడు. అనంతరం వృద్ధురాలి ఇంటి వైపు కాకుండా మరో వైపు వెళ్తుండటంతో అనుమానించిన ఆ వృద్ధురాలు ప్రశ్నించగా.. పెట్రోల్ పోయించుకొని వెళ్దామని మభ్యపెట్టి, అక్కడ తన స్నేహితుడు ఉన్నాడని మరో దుండగుడి దగ్గరకు వెళ్లారు. ఇంత బంగారం మెడలో ఎందుకు వేసుకున్నావు దొంగలు ఉంటారు జాగ్రత్తగా ఉండాలి కదా అని నమ్మించగా.. ఆ వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసును తీస్తుండగా ఇద్దరిలో ఒక్కడు గొలుసును లాక్కొని పరారయ్యాడు. బైక్‌తో అక్కడే ఉన్న మరో దుండగుడు తాను దొంగను పట్టుకొని వస్తానని వృద్ధురాలిని నమ్మించి అక్కడి నుంచి కొద్ది దూరం వెళ్లి గొలుసు తస్కరించిన వాడితో కలిసి బైక్‌పై పరారయ్యారు. కొద్ది సేపటి అనంతరం మోసపోయానని తెలుసుకున్న ఆ వృద్ధురాలు లబోదిబోమంటూ కుటుంబసభ్యులతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

18 నుంచి ముదిరాజ్‌ల బస్సు యాత్ర

సమావేశంలో మాట్లాడుతున్న చెన్న రాములు

ఖైరతాబాద్, జనవరి 12: ముదిరాజ్‌లను పాలకులు విస్మరిస్తున్న తీరును ఎండగడుతూ ఈనెల 18వ తేదీన గన్‌పార్కు నుంచి బస్సు యాత్రను నిర్వహించనున్నట్లు తెలంగాణ ముదిరాజ్ సంఘం నేత చెన్న రాములు తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్‌లు విద్య, ఉద్యోగ రంగాలతోపాటు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అన్యాయాన్ని ఎదుర్కొంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం గడుస్తున్నా కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌తోపాటు ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను విస్మరించిందని, ఇది ప్రజాపాలన కాదని, ముదిరాజ్‌ల ప్రాతినిధ్యంలేని పరిపాలన సాగుతుందన్నారు. ప్రభుత్వ విధానాలకు, ముదిరాజ్‌లపై చూపిస్తున్న వివక్షతకు వ్యతిరేకంగా చేపట్టే బస్సు యాత్ర ఉమ్మడి పది జిల్లాల్లో కొనసాగుతుందన్నారు. మొదటి విడతలో మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్ జిల్లాలు, రెండో విడతలో నల్గొండ, వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో పర్యటిస్తుందన్నారు. ఈ సమావేవేశంలో ఉప్పరి నారాయణ, రమాకాంత్, యాదగిరి, సంజీవ్ ముదిరాజ్, ఉస్మానియా విద్యార్థి నేత వెంకటేశ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదం..10 లక్షల నష్టం

అగ్ని ప్రమాదం జరిగిన ఫ్లాట్‌ను పరిశీలిస్తున్న ఏసీపీ రమేశ్‌కుమార్

ఏసీపీని వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముఠా జైసింహ

అపార్ట్‌మెంట్‌ను సందర్శించిన ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి, జనవరి 12: గాంధీనగర్ డివిజన్ వై జంక్షన్ సమీపంలో ఓ అపార్ట్‌మెంట్ ఫ్లాట్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకున్నది. ఫ్లాట్‌లోని గృహ ఉపకరణాలు, ఇంట్లోని సామగ్రీ కాళి బూడిదయ్యాయి. సంఘటనా సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. పోలీసులు, స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం... రాఘవేంద్ర పార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ 307, 308 సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కొత్త సూర్యనారాయణ, భార్య ఝాన్సీ, కుమారుడు సూర్య కృష్ణలతో కలిసి నివాసం ఉంటున్నారు. అయితే సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం ఉదయం 8 గంటలకు ఇంటికి తాళం వేసి తమ సొంతూరు అశ్వారావుపేటకు బయలుదేరారు. దాదాపు 10 గంటల సమయంలో ఫ్లాట్‌లో నుంచి దట్టమైన పొగలు, మంటలు రావడాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే ఫైర్ ఇంజిన్‌కు సమాచారం అందించారు. ముషీరాబాద్ ఫైర్ సేఫ్టీ ఆఫీసర్ బి.నర్సింహ సంఘటన స్థలానికి సిబ్బందితోపాటు చేరుకుని మంటలను ఆర్పారు. అదేవిధంగా చిక్కడపల్లి ఏసీపీ రమేశ్‌కుమార్, అసిస్టెంట్ డిస్ట్రిక్ ఆఫీసర్ భానుప్రతాప్, ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ సీఐ రాంబాబు, చిక్కడపల్లి డీఐలు, ఎస్సైలు అభిలాష్, మౌనిక సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. సగం దూరం వరకు వెళ్లిన సూర్య ఇంటి యాజమాని సూర్యనారాయణ తిరిగి ఇంటికి చేరుకున్నారు. ఇంటి పరిస్థితిని చూసి కన్నీళ్లు పెట్టుకున్నారు. దాదాపు రూ.10లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు, ఫ్రిడ్జ్‌లో షార్ట్ సర్క్యూట్‌తోనే అగ్ని ప్రమాదం జరిగి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు.

ప్రమాద ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ముఠా గోపాల్

విషయం తెలుసుకున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఏసీపీ రమేశ్ కుమార్, అధికారులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ఎమ్మెల్యే ముఠాగోపాల్ మాట్లాడుతూ.. పండుగ పూట అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడం బ బాధాకరమన్నారు. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు. యువ నాయకుడు ముఠా జయసింహ, నాయకులు రాకేశ్‌కుమార్, శ్యామ్ యాదవ్, మీడియా ఇన్‌చార్జి ప్రభాకర్, దీన్‌దయాల్ రెడ్డి, చాణిక్య రెడ్డి, చందు తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుతో వృద్ధురాలు మృతి

సాయమ్మ మృతదేహం

ఘట్‌కేసర్, జనవరి 12: పాము కాటుతో ఓ వృద్ధురాలు మృతి చెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ పరశురాం తెలిపిన ప్రకారం.. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ బుగ్గబావి కాలనీలో నివాసం ఉంటున్న పెద్దపాక సాయమ్మ (72) స్థానికంగా ఉన్న పెట్రోల్ బంక్‌లో పని చేస్తున్నది. పెట్రోల్ బంక్‌లోని పంప్ రూమ్‌లో అన్నం తింటుండగా.. అప్పటికే అందులో ఉన్న పాము ఆమె కాలుపై కాటు వేసింది. వెంటనే ఆమెను స్థానిక ప్రభుత్వ దవాఖానకు తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు చెప్పారు. కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

ఇంట్లో చోరీ

వెంగళరావునగర్, జనవరి 12: మహిళా బౌన్సర్ ఇంట్లో చోరీ జరిగిన ఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం.. రహ్మత్‌నగర్‌లో పి.మౌనిక(26) భర్త సంతోష్‌తో కలిసి నివాసం ఉంటుంది. మౌనిక నగరంలోని ఓ పబ్‌లో బౌన్సర్‌గా పని చేస్తున్నది. మౌనిక తల్లి రమాదేవి ఇటీవలె సొంతూరు నుంచి రహ్మత్‌నగర్ వచ్చి కుమార్తె వద్ద ఉంటుంది. శనివారం భార్యాభర్తలిద్దరూ డ్యూటీలకు వెళ్లిపోయారు. మధ్యాహ్నం సమయంలో రమాదేవి షాపింగ్ కోసం ఇంటి నుంచి బయటకు వెళ్లి సాయంత్రం తిరిగి వచ్చి చూసేసరికి ఇంటి తాళాలు పగులగొట్టి ఉన్నాయి. ఇంట్లోకి వెళ్లి చూడగా.. బీరువాలో దాచిన బంగారు ఆభరణాల బాక్స్ కన్పించలేదు. ఈ విషయమై ఆమె కూతురు మౌనికకు ఫోన్ చేసి తెలుపగా.. మౌనిక ఇంటికి వచ్చి బీరువాలో దాచిన 33 గ్రాములు బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు నిర్ధారించుకుని మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

మారేడ్‌పల్లి, జనవరి 12: రైలు కింద పడి ఓ గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. రైల్వే పోలీసులు తెలిపిన ప్రకారం... సికింద్రాబాద్-సీతాఫల్‌మండి ఏ క్యాబిన్ వద్ద ఆదివారం గుర్తు తెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి వయసు సుమారు 40-45 ఏండ్ల మధ్య ఉంటాయని, ఒంటిపై ఎరుపు రంగు టీషర్టు, నలుపు రంగు ప్యాంట్ ధరించి ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

చిరుత సంచారం అవాస్తవం

అంతా వెతుకుతున్న అధికారులు

వ్యవసాయ యూనివర్సిటీ, జనవరి 12: చిరుత సంచారం అవాస్తవమని, సమీపంలోని కొందరు కావాలనే అలా తప్పుగా క్రియేట్ చేశారని ప్రొ. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం సెక్యూరిటీ విభాగం సూచించింది. రాజేంద్రనగర్‌లో వాటి ఆనవాలు కొరకు గాలించామని, సామాజిక మాధ్యమాలలో వచ్చిన వదంతులకు విశ్వవిద్యాలయం సెక్యూరిటీ సిబ్బంది, స్థానిక పోలీసులు, అటవీ శాఖ అధికారులతో కలిసి, ఆదివారం వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని పలు ప్రాంతాల్లో చిరుత ఆనవాల కొరకు సుమారు 4గంటల పాటు వెతికారు. ఎక్కడా పాదముద్రలు, ఆనవాళ్లు లభ్యం కాలేదన్నారు. సీసీ పుటేజీల్లోనూ కనిపించలేదని, విశ్వవిద్యాలయం సెక్యూరిటీ ఆఫీసర్ డా. హుస్సేన్ తెలిపారు. అవసరమైతే ఈ రాత్రి అంతా నిఘా, పర్యవేక్షణ ఏర్పాటు చేస్తామని సూచించారు. విద్యార్థులు రాత్రివేళల్లో రోడ్లపై తిరుగవద్దని సూచించారు.

ధనుష్, లోహిత్‌కు కడసారి వీడ్కోలు

పరామర్శించిన నేతలు

నివాళులర్పించి బిఆర్ఎస్ గ్రేటర్ నేత ఎంఎన్ శ్రీనివాసరావు

ముషీరాబాద్, జనవరి 12: కొండపోచమ్మ సాగర్‌లో మునిగి మృత్యువాత పడ్డ ధనుష్(20), లోహిత్(17) మృతదేహాలను భోలక్‌పూర్ ఇందిరానగర్‌కు తీసుకువచ్చారు. అన్నదమ్ములు ఇద్దరు నీటి మునిగి మరణించడంతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. ఎప్పుడు సరదాగా కనిపించే అన్నదమ్ముళ్లు ఒకేసారి మరణించడం పలువురిని కంటతడి పెట్టించింది. ఇద్దరు కొడుకులను కోల్పోయిన ఆ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ధనుష్, లోహిత్ మృతదేహాలకు బన్సీలాల్‌పేట్ శ్మశానవాటికలో దహనసంస్కారాలు నిర్వహించారు. మృత్యు వార్త తెలిసి పలువురు రాజకీయ పార్టీల నేతలు ఇందిరానగర్‌కు వచ్చి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ గ్రేటర్ నేత ఎంఎన్ శ్రీనివాస రావు, నాగేశ్ ముదిరాజ్‌లు పార్థివ దేవాలను సందర్శించి నివాళులర్పించారు.

సాహిల్ మృతి కలసివేసింది..

కిషన్‌బాగ్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సాయికిరణ్



సాహిల్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు సాయికిరణ్

చార్మినార్, జనవరి 12: కొండపోచమ్మ రిజర్వాయర్‌లో సెల్ఫీ తీసుకుంటూ ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ప్రాణాలు విడిచిన సాహిల్ మృతితో బహదూర్‌పుర బీఆర్ఎస్ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. బహదూర్‌పుర నియోజకవర్గంలోని కిషన్‌బాగ్ డివిజన్‌కు చెందిన సాహిల్(19) ముషీరాబాద్‌కు చెందిన మిత్రులతో కలిసి శనివారం కొండపోచమ్మ ప్రాజెక్ట్‌ను సందర్శించడానికి వెళ్లారు. మిత్రులతో కలిసి సెల్ఫీ దిగుతూ నీటిలో మునిగిపోయి మిత్రులతో ధనుశ్, లోహిత్, దినేశ్వర్, జతిన్‌లతోపాటు సాహిల్ కూడా మృతి చెందాడు. మృతదేహాలను వెలికితీసిన అధికారులు స్వస్థలాలకు చేరవేశారు. ఈ సందర్భంగా సాహిల్ మృతదేహాన్ని కిషన్‌బాగ్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సాయికిరణ్ ఇతర నాయకులతో కలిసి సందర్శించారు. సాహిల్ మృతి కలసివేసిందని సాయికిరణ్ విచారం వ్యక్తం చేశారు. సాహిల్ కుటుంబసభ్యులను కలిసి తన సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం అంత్యక్రియల కోసం సాయికిరణ్ రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. సాహిల్ మృతదేహానికి కిషన్‌బాగ్‌లోని గురుద్వార సమీపంలో కుటుంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.

జతిన్ అంత్యక్రియలు పూర్తి

ఖైరతాబాద్, జనవరి 12: కొండపోచమ్మ రిజర్వాయర్‌లో సెల్ఫీ తీసుకుంటూ నీటిలో మునిగి మృతి చెందిన జతిన్(17) అంత్యక్రియలు ఆదివారం జరిగాయి. చింతలబస్తీకి చెందిన కోటేశ్వర్ రావు దంపతుల రెండో కుమారుడు జతిన్ శనివారం స్నేహితులతో కొండపోచమ్మ రిజర్వాయర్ వద్దకు వెళ్లిన విషయం విదితమే. పోస్టుమార్టం అనంతరం అదేరోజు రాత్రి కుటుంబ సభ్యులు మృతదేహాన్ని చింతలబస్తీలోని ఇంటికి తీసుకువచ్చారు. ఆదివారం కుటుంబసభ్యులు జతిన్ మృతదేహానికి బంజారాహిల్స్ రోడ్ నం.13లోని శ్మశానవాటికలో అంత్యక్రియలు చేశారు.

మరువంపు పూల మట్టి తీగ ఆవిష్కరణ

మరువంపుపూల మట్టితీగ ఆవిష్కరణ చేస్తున్న డాక్టర్ కేవీ. రమణ

రవీంద్రభారతి, జనవరి 12: తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సాహిత్య అకాడమీ, ధర్మకేతనం సాహిత్య కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఎన్వీ రఘువీర్ ప్రతాప్ రచించిన మరువంపుపూల మట్టితీగ పుస్తకావిష్కరణ సభగా ఘనంగా నిర్వహించారు. వక్తలుగా విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కేవీ రమణాచారి విచ్చేశారు. తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా.నామోజు బాలాచారి సభాధ్యక్షత వహించారు. రమణాచారి మాట్లాడుతూ.. ఎన్వీ రఘువీర్ ప్రతాప్ చాలా అద్భుతమైన పుస్తకం 'మరువంపుపూల మట్టితీగ' పుస్తకం అని కొనియాడారు. భవిష్యత్‌లో మరిన్ని మంచి పుస్తకాలు రాయాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం నారాయణదాసు రామాచార్యులు స్మారక సాహితీ పురస్కారం 2024ను అవధాని అవుసుల భానుప్రకాశ్, నారాయణదాసు వెంకట శేషమ్మ స్మారక సాహితీ పురస్కారం 2024 డా.తూర్లపాటి రాజేశ్వరికి డా.రమణ చేతుల మీదుగా బహూకరించారు. ఈ కార్యక్రమంలో బైసా దేవదాసు తండు కృష్ణ కౌండిన్య, పేరుమాళ్ల ఆనంద్, కొండపల్లి నిహారిణి, పెద్దూరి వెంకటదాసు తదితరులు పాల్గొన్నారు.

నంది అవార్డు ప్రదానం

రవీంద్రభారతి, జనవరి 12: తెలుగు వెలుగు జాతీయ సాహితీ వేదిక, కాళోజీబుక్ ఆఫ్ తెలుగు రికార్డ్స్ వేదిక ఆధ్వర్యంలో నగరంలో జరిగిన జాతీయ పురస్కార ప్రదానోత్సవం కార్యక్రమంలో సాహితీ, సేవ రంగంలో విశిష్ట సేవలను అందించిన డాక్టర్ అన్నమరాజు సమాల్యకు తెలుగు వెలుగు నంది పురస్కారంతోపాటు కాళోజీ తెలుగుబుక్ ఆఫ్ రికార్డ్స్ బంగారు పతకం, ప్రశంసాపత్రాన్ని సమాచార, పౌర సంబంధాల శాఖ సంయుక్త సంచాలకులు కన్నెకంటి వెంకటరమణ, చిత్రకారుడు డా.మండలి లక్ష్మణ్‌బాబు, శాంతికృష్ణ, పొడిశెట్టి విష్ణువర్ధన్ చేతులమీదుగా ప్రదానం చేశారు.

అన్నమరాజు సమాల్యకు అవార్డును బహూకరిస్తున్న వక్తలు

హెచ్ఎంపై దాడి.. నిందితులపై చర్యలు తీసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

చిక్కడపల్లి, జనవరి 12: రంగారెడ్డి జిల్లా తక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములుపై దాడి చేసిన నిందితులపై ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి, వెంటనే శిక్షించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, కొండే నాగేశ్వర్‌రావు, టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తిరుపతి, పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి నామాల ఆజాద్, పీయూఎల్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రదీప్ తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..8వ తరగతికి సంబంధించిన అయ్యప్ప మాల ధరించిన విద్యార్థి అరుణ్ కూడా అందరి విద్యార్థుల మాదిరిగా ఎక్కాలు చదవాలని నాలుగు సార్లు చెప్పినా నిలబడలేదన్నారు. హెచ్ఎం ఆ విద్యార్థి వద్దకు వెళ్లి, వెనుక నుంచి భుజాలను పట్టుకొని పైకి లేపే ప్రయత్నం చేస్తుండగా.. అరుణ్ వీపు భాగంలో మోకాలు తగలిందన్నారు. ఈ విషయంలో 50 మంది అయ్యప్పలు గత నెల 23న పాఠశాలకు వచ్చి ప్రాధానోపాధ్యాయుడు రాములుపై దాడి చేశారన్నారు. మండల జిల్లా, రాష్ట్ర స్థాయిలో మతోన్మాద శక్తుల జోక్యం ఆపడానికి ఆఫీసర్లు టీచర్స్ పౌర సమాజ వ్యక్తులతో ప్రభుత్వమే కమిటీలు వేయాలన్నారు. ఈ విషయాల మీద సీఎంను కలిసి వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. అప్పటికీ నిందితులపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు, రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు నిర్వహిస్తామని చెప్పారు.

కార్మికురాలి మృతితో రోడ్డునపడ్డ కుటుంబం

- నెలగడిచినా నిందితులను పట్టుకోని పోలీసులు
- తండ్రికి పక్షవాతం.. పస్తులుంటున్న ముగ్గురు కూతుళ్లు
- ఆదుకోవాలని ప్రభుత్వానికి వేడుకోలు

తల్లి ఫొటోను చూపుతూ ఆవేదనను వ్యక్తం చేస్తున్న కూతుళ్లు, పక్షవాతంతో మాంచాన పడిన యాదగిరి

మలక్‌పేట, జనవరి 12: పారిశుధ్యం నిర్వహిస్తున్న తమ తల్లిని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టగా.. ఆమె మృతి చెందింది. ఈ ప్రమాదంలో పారిపోయిన వాహనదారుడిని పట్టుకొని శిక్షించి, తమ కుటుంబాన్ని ఆదుకోవాలని మృతురాలి కుటుంబసభ్యులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్తే.. చాదర్‌ఘాట్ మూసానగర్‌లో నివసించే యాదగిరికి భార్య ఇందిర, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. రెక్కాడితేగానీ డొక్కాడని ఆ కుటుంబంలో యాదగిరి పక్షవాతంతో మంచానపడటంతో కుటుంబ పోషణ భారంగా మారింది. జీహెచ్ఎంసీ పారిశుధ్య విభాగంలో కాంట్రాక్ట్ కార్మికురాలిగా పనిచేసే ఇందిర తన సంపాదనతోనే కుటుంబాన్ని పోషించేది. కాగా, గతేడాది డిసెంబర్ 10న కోఠిలో పారిశుధ్యం నిర్వహిస్తున్న ఇందిరను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. దీంతో తీవ్రంగా గాయపడిన ఇందిర అక్కడికక్కడే మృతి చెందింది. దాంతో కుటుంబసభ్యులు సుల్తాన్ బజార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నెలరోజులు గడిచినా పోలీసులు ఆ వాహనాన్ని పట్టుకోకపోగా,పైగా అక్కడ ఉన్న 16 సీసీ కెమెరాలు పనిచేయడం లేదని నిర్లక్ష్యపు సమాధానాలు చెబుతున్నారు. తల్లి మృతికి కారణమైన వాహనదారుడి పట్టుకొని కఠినంగా శిక్షించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.తల్లి మరణంతో తమకు పూటగడవడం కష్టంగా మారిందని, ఇంట్లో సంపాదించే వారు లేక పస్తులు ఉంటున్నామని, ఇరుగు, పొరుగువారు మానవత్వంతో పెట్టే ఆహారంతోనే కాలం వెళ్లదీస్తున్నామని వారు కన్నీటి పర్యంతమవుతూ తెలిపారు. ప్రభుత్వం తమ కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని బాధితులు వేడుకుంటున్నారు. ఆర్థిక సాయాన్ని అందించాలనుకున్న దాతలు 73867 56966 నంబర్‌లో సంప్రదించాలని వారు కోరుతున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★ వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-326945

GOLD FINANCE

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326616

OLD AGE HOME

★ వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990. NT-326937

TOURS & TRAVELS

★ మహాదేవ టూర్స్: 25/01-కర్ణాటక; 18/02-కాశీ; 14/03-ముక్తినాథ్; 04/05-చార్‌ధామ్, 07/05-దో ధామ్, సరస్వతి పుష్కరాలు @ 9676637578, 9908844377. NT-326634

BUSINESS OFFER

★ Wanted Investors for My Client: 1 Lakh to 1 Crore. Contact: A.M.Suree Goud. Legally, Safe, Secure & Dynamic Investment. Advisor, Advocate, Arbitrator & Legal Advisor. 9391665516, 8106826332. NT-337722

★ (అత్తాపూర్) 2 లక్షలు పెట్టుబడి పెట్టగలిగే సూపర్ స్టాకిస్ట్ కావలెను. క్రింద నెంబర్‌కు వాట్సాప్‌లో మెసేజ్ చేయండి: 9652438769. NT-337730

PLOTS & LANDS FOR SALE

★ చేవెళ్ల పరిసర ప్రాంతాలలో HMDA, DTCP, GP లేఅవుట్స్ నందు "ఓపెన్ ప్లాట్లు" మరియు "వ్యవసాయ భూములు" అమ్మకానికి కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. Contact: 9000084422, 9848940940. NT-337725

PLOT FOR SALE

★ సాగర్ హైవేలో బొంగుళూరు జంక్షన్ ఆదిభట్ల మున్సిపాలిటీ వద్ద HMDA అప్రూవ్డ్ రెడీ టు కన్‌స్ట్రక్షన్ గేటెడ్ కమ్యూనిటీలో ఓపెన్ ప్లాట్లు అమ్మబడును. నియర్ బై TCS, Foxcon. 9000330596. NT-326638

★ సాగర్ హైవే ఫేసింగ్